# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిర్మల్

సోమవారం 23 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 23, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12









దిలావర్‌పూర్ : అమ్మవారి నగల శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

# వైభవంగా గంగనీళ్ల జాతర

- గోదావరిలో అమ్మవారి ఆభరణాలకు అభిషేకం
- ఊరూరా మంగళ హారతులతో మహిళల స్వాగతం

.. వివరాలు 2లో

# విజయీభవ

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు
- ఆలయాలు ముస్తాబు
- రామ్‌లీలాకు సర్వం సిద్ధం



**చెడుపై మంచి** సాధించిన విజయానికి ప్రతీకగా చెప్పకునే విజయదశమి రానే వచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సోమవారం ఈ వేడుక జరుపుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది. ఇక విద్యుద్దీపాలతో ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దగా, కొత్త శోభ సంతరించుకున్నది. పలుచోట్ల రామ్‌లీల నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

*- చెన్నూర్ టౌన్, అక్టోబర్ 22*

నేడు విజయదశమి



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అల్లోల కుటుంబ సభ్యులు

## సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల

**తెలంగాణ సంస్కృతి,** సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలు అని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మంత్రి నివాసంలో వేడుకలు వైభవంగా జరిగాయి. మంత్రి కుటుంబ సభ్యులు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బతుకమ్మ విశిష్టతను ప్రపంచ వ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు మంత్రి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లోల మురళీధర్‌రెడ్డి, అల్లోల సురేందర్‌రెడ్డి, యువ నాయకులు అల్లోల గౌతంరెడ్డి, అల్లోల దివ్యారెడ్డి, మంత్రి సతీమణి విజయలక్ష్మి పాల్గొన్నారు.

*- నిర్మల్ అర్బన్, అక్టోబర్ 22*








